బుద్ధవనం ఆధ్యాత్మిక క్షేత్రంగా మరో మైలురాయి


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 04 మార్చి , 2026 | పేజీలు : 03


# రైతు రంది... భరోసా లేని 'యాసంగి'

రైతు భరోసా రాక రైతులు రంది చెందుతున్నారు. ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడికి ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఖరీఫ్, యాసంగి పంట సాగుకు రైతులకు అందిస్తున్న పంట పెట్టుబడి సహాయం ఈ యాసంగి సీజన్‌లో నేటికి అందించలేదు. సీజన్ ముగిసి మూడు నెలలు కావడంతో రైతులు ఎప్పుడె ప్పుడు వస్తాయోనని ఎదురు చూస్తున్నారు.

### మూడు నెలలు అవుతున్నా అందని పంట పెట్టుబడి సహాయం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 8,95,680 ఎకరాలలో పంట సాగు అవుతుంది. 2,79,853 మంది రైతులు పంట సాగు చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఖరీఫ్, యాసంగి సీజన్‌లలో రెండు విడతలుగా రూ.10వేల పంట పెట్టుబడి సహాయం అందించగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎకరాకు రూ.15వేలు అందిస్తామని చెప్పినా అది ప్రకటనలకే పరిమితమైంది. ప్రభుత్వ తీరుపై రైతులు మండిపడడంతో దిగి వచ్చిన ప్రభుత్వం దానిని తగ్గించి రూ.12వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. గత ఖరీఫ్ సీజన్‌లో ఎకరాకు రూ.12వేల చొప్పున ఒక విడత ఎకరాకు రూ.6వేలు విడుదల చేసింది. జిల్లావ్యాప్తంగా 2,44,423 మంది రైతులకు రూ.232,92 కోట్లను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. 10 ఎకరాల పైబడి ఉన్న రైతులకు కొంతమందికి మాత్రమే ఇవ్వడం జరిగింది. కొంతమంది రైతులకు డబ్బులు జమచేయలేదు. యాసంగి సీజన్‌లో ఇవ్వాల్సిన భరోసాను నేటికి విడుదల చేయలేదు. సీజన్ ముగిసి కూడా మూడు నెలలు అవుతుంది. రైతు పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం విడుదల చేసే డబ్బుతోనే రైతులు విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుంటున్నారు. ఈ విషయం ప్రభుత్వ పెద్దలకు తెలిసినా ఇంత వరకు విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉందని బూచిగా చూపిన ప్రభుత్వం కోడ్ ముగియగానే రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదే పదే చెప్పినా నేటికి రైతులకు భరోసా డబ్బులు అందించిన దాఖలాలు లేవు. ఇదే విషయమై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డిని వివరణ కోరగా తమకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని, రైతుభరోసా నిధులు త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉందని చెప్పడం జరిగింది. ఏది ఏమైనా రైతుభరోసా నేటికి అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని రైతు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మండలంలోని సపావత్ తండాలో జమ్మన కోట గ్రామ వాసి ఆర్మీ జవాన్ రమావత్ లక్ష్య నాయక్ సహాయ సహకారంతో గ్రామ బస్ స్టాప్ వద్ద చలివేందర్రను మాజీ ఎంపీటీసీ సపావత్ హచ్చు నాయక్ మంగళవారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకే చలివేంద్రమును ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు జటావత్ బిక్కు నాయక్ పాల్గొన్నారు.

## రూ.30వేల ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల వెంకీ లక్ష్మయ్య కూతురు సుమలత భర్త ఇటీవల మృతి చెందారు. ఈ విషాద విషయం తెలుసుకున్న ఆమె పదవ తరగతి క్లాస్‌మేట్స్ మానవత్వాన్ని చాటుతూ ఆర్థిక సహాయం అందించారు. భీమనపల్లి గ్రామంలో కలిసి చదువుకున్న పదవ తరగతి సహపాఠులు తలా కొంత మొత్తాన్ని జమ చేసి మొత్తం రూ.30వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం సుమలతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్.పార్వతి,సీహెచ్,రజిని, సీహెచ్.శంకరమ్మ,జి.కల్పన,ఏ.వనజాత, ఈ.లింగయ్య,జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐక్యత, వెలుగులు నింపాలని బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం హోలీ పండుగ సందర్భంగా నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో మేయర్ దంపతులు పాల్గొన్నారు.పారిశుద్ధ కార్మికులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,మున్సిపల్ కార్పొరేషన్ వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,స్థానిక ప్రజలతో కలిసి మేయర్ దంపతులు రంగులు పూసి ఆనందంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.ముఖ్యంగా పట్టణ శుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుద్ధ కార్మికులతో కలిసి పండుగను జరుపుకోవడం ద్వారా వారికి గౌరవం తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హోలీ పండుగను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జైలుశిక్ష, జరిమానా

**ప్రజాపక్షం/కోదాడ:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కోదాడ ట్రాపిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఎస్ఐ అంజిరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పి అదేశాల సారం సోమవారం రాత్రి పట్టణంలోని రంగా ధియేటర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. సోమవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో తనీఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా ప్రతి ఒక్కరికి ఒకరోజు జైలుశిక్ష, రెండువేల జరిమాన విధిస్తున్నట్లు , మద్యం సేవించిన మరో ఇద్దరకి రూ.4వేల జరిమాన విధించినట్లు తెలిపారు. ఎలాంటి వారైన మద్యం సేవించి పట్టుబడితే జైలుశిక్ష తప్పదని అన్నారు.

## దాతల ఉదారత్వం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నందిపాటి రామలింగం మరణించినందున గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి రూ.10 వేలు , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి 50 కిలోల బియ్యం, 2వ వార్డు సభ్యులు గాదే శంకరయ్య రూ.2000, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం రూ.1000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూనూరు ముత్తయ్య, అప్పం శ్రీరాములు, పోలెపాక కృష్ణ, గంజి శ్రీనివాస్, కూనూరు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆవనగంటి గోపాల్ అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల మహేందర్ రెడ్డి రూ.10,000 మరియు గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్, రూ.5000 అవనిగంటి గోపాల్ కుమారుడైన ఆమనగంటి మహేష్ (గ్రామపంచాయతీ సిబ్బంది)కు ఆర్థిక సాయం అందజేసి గోపాల్ మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్, వార్డు సభ్యులు సండ్ల లింగయ్య, పాశం సతీష్ రెడ్డి, జింక శేఖర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిని వేతనంతో వెలకట్టడం దురదృష్టకరం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ విద్యా విధానం రూపకల్పనకు కావాల్సిన సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు నియమించబడిన తెలంగాణ విద్యా కమీషన్ ఉపాధ్యాయ వృత్తిని వేతనంతో వెలకట్టడం అత్యంత దురదృష్టకరమని, ఇది ఉపాధ్యాయ వృత్తికి అవమానకరమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ల సాయిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు ఇచ్చేది వేతనం కాదు అది గౌరవభృతి అన్నారు. ఈ సృష్టిలో వెలకట్టలేని వృత్తి ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని తెలిపారు. అణగారిన వర్గాల పిల్లలకు విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారానే అందుతుందని, ప్రస్తుతం ఈ కమీషన్ ఇచ్చిన రిపోర్టు పేద వర్గాలకు అనేక అంశాలలో తీవ్ర నష్టం కలిగించేలా ఉందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా ఉత్తీర్ణత మార్కులు పెంచడం పేదలకు విద్య అందని ద్రాక్ష అవుతుందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు సంపన్న రాష్ట్రం అంటూ అత్యధిక వేతనం తీసుకుంటున్నారని, కొంతమంది ప్రజాప్రతినిధులు రెండు, మూడు పెన్షన్స్ కూడా తీసుకుంటున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఈ కమీషన్ ఇచ్చిన రిపోర్టును పరిగణలోకి తీసుకోకుండా, విద్యారంగంలో నిష్ణాతులైన విద్యావేత్తలతో కొత్తకమిటి ఏర్పాటు చేసి మళ్లీ అభిప్రాయాలు సేకరించాలని కోరారు.

## ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా రమేష్

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని స్థానిక హుజూర్‌నగర్ పట్టణంలోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద తెలంగాణ ఉద్యమ కారుల సమావేశంను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి జైలు జీవితం గడిపిన ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కమిటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్‌ను ఎంపిక చేసి నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ఎన్నో రకాల ఉద్యమాలు, నన్ను గుర్తించి నాకు బాధ్యత అప్పగించినందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు ఆవుల రామారావు, తోటపల్లి నాగరాజు, మట్టపల్లి శ్రీనివాస్, అంజన్న, చీమ శేఖర్, కుడుముల రాంబాబు, గడ్డం ఏసు, రవి పాల్గొన్నారు.

## కొయదొర వేషంలో 'నో డ్రగ్స్ - సేవ్ లైఫ్' సందేశం

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని ఆమనగల్లు గ్రామంలో జరిగిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ మంగళవారం వినూత్న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కుర్రో..కుర్రో..అంటూ కొయ్యదొర వేషధారణలో ప్రజల మధ్యకు వచ్చి గంజాయి,మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా కష్టపడి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.తల్లిదండ్రులు,గురువులు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలంటే మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## గణేష్ మృతి డివైఎఫ్ఐ యువజన ఉద్యమానికి తీరని లోటు

**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి గణేష్ మృతి ఆలేరు ప్రాంత యువజన ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ అన్నారు. భువనగిరి గణేష్ మొదటి వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో స్మారక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గణేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మృతి ఆలేరు ప్రాంత యువజన మరియు ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు అని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న గణేష్, అనంతరం యువజన ఉద్యమంలో కీలక పాత్ర పోషించి పార్టీ శాఖ కార్యదర్శి స్థాయికి ఎదిగారని తెలిపారు. పేదలు, కార్మికులు, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ప్రతి పోరాటంలో ఆయన ముందుండి పనిచేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల సాధన కోసం బలమైన యువజన ఉద్యమాన్ని నిర్మించేందుకు కృషి చేశారని అన్నారు. యువతలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహానికి ప్రతి సంవత్సరం డివైఎఫ్ఐ కార్యక్రమాలను నిర్వహించేవారని తెలిపారు. అట్టడుగు వర్గాలు, కార్మికులు, కర్షకులు, యువజనులను సమీకరించి బలమైన ప్రజాతంత్ర ఉద్యమాన్ని నిర్మించడం గణేష్‌కు నిజమైన నివాళి అవుతుందని ఎంఏ ఇక్బాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మొరిగాడి రమేష్, మొరిగాడి చంద్రశేఖర్, బాలరాజు, మొరిగాడి అజయ్, చెన్న రాజేష్, వడ్డేమాన్ విప్లవ్, కాసుల నరేష్, మాదాని నవీన్, యాసారపు ప్రసాద్, మొరిగాడి లక్ష్మణ్, గొడుగు దాస్, కొలుటూరి ఉపేందర్, ఎండి బాబా, శివ, రేగోటి ప్రశాంత్, ఎక్కాల్దేవ్ భాస్కర్, చెక్క పరశురాములు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మహిళలపై జరుగుతున్నదాడులు, వివిధ రకాల వివక్షతలకు, అసమానతలకు వ్యతిరేకంగా చైతన్యవంతంగా ఉద్యమిస్తామని ప్రగతి శీల మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంగమ్మ, సువార్త, గండు నాగేంద్ర, మల్లమ్మ, కళ్యాణిఆ, సంధ్య, పద్మ, స్వరాజ్యం, నరసమ్మ, లక్ష్మి, స్రవంతి పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా పని చేయాలి

**ప్రజాపక్షం/నందికొండ:** న్యాయశాఖ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే న్యాయవ్యవస్థ ప్రతిష్ట పెరుగుతుందని తెలంగాణ లోకాయుక్త న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి అన్నారు.నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన తెలంగాణ లోకాయుక్త న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డిని స్థానిక విజయ విహార్ అతిథిగృహంలో మంగళవారం న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాతంగి వీరబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులతో లోకాయుక్త న్యాయమూర్తి పలు విషయాలపై సలహాలు సూచనలు ఇచ్చారు.లోకాయుక్త న్యాయమూర్తిని కలిసిన వారిలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు గిరి,సాగర్,మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కనుల విందుగా కల్యాణం

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని ఆమనగల్లు గ్రామంలో చారిత్రాత్మక శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామీ కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. ఈ కళ్యాణికి మండల పరిధిలోని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎస్ఐడి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి భద్రత ఏర్పాట్లు కల్పించారు,ఈ కార్యక్రమంలో వేద పండితులు సూర్యనారాయణ శర్మ సతీష్ శర్మ,ఆలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ స్థానిక సర్పంచులు సందీప్,భరత్,ఈవో మృత్యుంజయ శాస్త్ర,ధర్మకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన పాడుబడిన బావి

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని పస్నూర్ గ్రామంలో పాత గ్రామపంచాయితీ కార్యాలయం సమీపంలో ఉన్న పాడుబడిన వ్యవసాయ బావి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది.బావి చుట్టూ రక్షణ గోడ లేకపోవడం, పరిసరాలు శుభ్రంగా లేకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.స్థానికుల కథనం ప్రకారం, బావిలో పదుల సంఖ్యలో పాములు కనిపిస్తున్నాయని, అవి సమీప ఇళ్లలోకి వస్తుండటంతో చిన్నారులు ఉన్న కుటుంబాలు భయంతో గడుపుతున్నాయి. ముఖ్యంగా బావి పక్కనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది.అదేవిధంగా,కొంతమంది చనిపోయిన మూగజీవాలను బావిలో వేయడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో సమీప నివాసితులు వాంతులు, విరోచనాల వంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బావిని మూసివేయడం లేదా భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో గ్రీన్‌క్లబ్ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన హోలీ వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి మీలా మహా దేవ్‌తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పబ్లిక్ క్లబ్ సభ్యులు, ప్రముఖ వైద్యులు, 18వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. డిజె సౌండ్స్‌తో మహిళలు రంగులు చల్లుకొని ఆటపాటలతో సందడి చేశారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు తమ వార్డుల్లో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యా సముదాయాలు, బహుళ అంతస్తులు (అపార్టుమెంట్‌లలో) అందరూ ఒకేచోట చేరి హోలీ జరుపుకున్నారు. చిన్నారులు గన్‌ల్లో కలర్లు నింపుకొని ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. ఏడాది మొత్తం జీవితం కలర్‌ఫుల్‌గా ఉండాలని ఆ భగవంతుడి అందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలో హోలీ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సంబరాల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి, పిసిసి నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్మినేటి కృష్ణారెడ్డిపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు యువత, చిన్నారులు హోళి పండుగను జరుపుకున్నారు. అలాగే హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పలువురు అధికారులు రాజకీయనేతలకు హోళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నరేందర్‌రెడ్డి, దాచేపల్లి దయాకర్‌రెడ్డి, దేవరం రామిరెడ్డి, దుగ్గి ఉషా, సోమగాని రాంప్రసాద్, పిల్లలమర్రి శ్రీనివాస్, దొంతగాని రమేష్, నక్కా నరేష్‌గౌడ్, పండ్ల నాగరాజు, లింగం మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/చిట్యాలః నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటితో పాటు మండలంలో ప్రజలు రంగుల పండుగైన హోళీ మహోత్సవాన్ని సంబురంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పందరి గీతారమేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యోగా క్లబ్‌లోని సభ్యులతో సహజసిద్ధమైన రంగులు చల్లుకుంటూ ఆనందంతో హోలీ పండుగను జరుపుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంచర్ల వెంకటేశ్వర్లు, గుడిపాటి కోటయ్య, గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, చక్కా రాజేందర్, గుంటూరు చంద్రశేఖర్, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

**– హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ...**

పట్టణంలో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో విద్యార్థులు, యువకులు, మహిళలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నేతలు హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు పాల్గొని ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాల నగరం గ్రామంలో గ్రామ సర్పంచ్ గర్దాసి విక్రం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ వరికుప్పల స్వామి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హాలియా:** రంగుల హరివిల్లు హోలీ ఉత్సవాలను ప్రజలు ఆనందోత్సవాల నడుము కన్నుల పండువగా జరుపుకున్నారు. హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈవేడుకల్లో ఎంఈఓ తరి రాము,గుండా కృష్ణమూర్తి,వెంకన్న,రేపాల అశోక్,పెనుగొండ సుబ్బారావు,దేవేందర్,వెంకటరామిరెడ్డి,సక్రు నాయక్,వీరా సింగ్,చెన్ను వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నల్లగొండ పట్టణం రంగుల కాంతులతో కళకళలాడింది. ముఖ్యంగా శివాజీ నగర్ ప్రాంతంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస నేతతో పాటు నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలో హోలీ పండుగ సంబరాలు అంబరమంటాయి.ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ సెంటర్ వరకు భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. డీజే పాటల సందడితో పట్టణం మొత్తం ఉత్సాహభరితంగా మారింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ స్వగృహంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా హోళీ వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** హోలీ పండుగ సందర్భంగా

స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) భవనంలో నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి.ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రమేష్,కార్యదర్శి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున అనేకమంది డాక్టర్లు కలిసి హోలీ వేడుకలను అత్యంత అద్భుతంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్,డాక్టర్ విజయ్,డాక్టర్ జార్జి ప్రవీణ్, డాక్టర్ ఏవి.శ్రీనివాస రావు,డాక్టర్ యాదయ్య,డాక్టర్ పివిఎన్ మూర్తి,డాక్టర్ అనిత రాణి,డాక్టర్ ప్రవీణ్,డాక్టర్ త్రివేణి,డాక్టర్ సుబ్బా రావు, వినోద్ కుమార్,డాక్టర్ లీలావతి,డాక్టర్ అరుంధతి,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల/మర్రిగూడ/ కొండమల్లేపల్లి/ డిండి/నాంపల్లి/అర్వపల్లి మండలాలలో హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.**